**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.11.12.2018.**

**<u>పాతగొడవల నేపథ్యంలో దాడి చేసిన కేసులో ఇద్దరు నిందితులకు జరిమానా</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.281/2017 సెక్షన్ 341, 323, 506 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితులైన విజయవాడ, జక్కంపూడి, వై.ఎస్.ఆర్‌కు చెందిన 1) చెక్కా శివ శంకర వర ప్రసాద్(27), నక్కా నరశింహారావు(22)లపై ది.11.12.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితులకు ఒక్కొక్కరికి రూ.2,500 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి గుంటూరు జిల్లా, తెనాలకి చెందిన మర్రి శ్రీనివాస రెడ్డి అను అతను విజయవాడ, పాయకాపురం, ప్రజాశక్తి నగర్‌లో టాపీపని చేయుచుండగా ది.15.07.2017న నాయంత్రం 6 గంటల సమయంలో పై ఇద్దరు నిందితులు మరియు శ్రీనివాస రెడ్డి తన స్నేహితుడు అయిన రామారావుతో గొడవ పడుతుండగా శ్రీనివాసరావు అడ్డు వెళ్ళి వారిని ఆపి పంపివేయగా దానిని మనసులో పెట్టుకుని పై ఇద్దరు నిందితులు రాత్రి 10.30 గంటల సమయంలో పాయకాపురం, ప్రజాశక్తి నగర్‌లో శ్రీనివాస రెడ్డి మరియు తన స్నేహితుడు రామారావు నడుచుకుంటు వెళ్ళుతుండగా మసిది సెంటర్‌లో వారిద్దరిని అడ్డగించి చేతులతో కొట్టి గాయపరచడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన గొడవపై మర్రి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నున్న పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ చలం గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితులైన విజయవాడ, జక్కంపూడి, వై.ఎస్.ఆర్‌కు చెందిన 1) చెక్కా శివ శంకర వర ప్రసాద్(27), నక్కా నరశింహారావు(22)లను, ది.17.07.2017న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, జక్కంపూడి, వై.ఎస్.ఆర్‌కు చెందిన 1) చెక్కా శివ శంకర వర ప్రసాద్(27), నక్కా నరశింహారావు(22)లపై న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి బి.పద్మ గారు ది.11.12.18న నిందితులకు ఒక్కొక్కరికి రూ.2,500 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---